# తెలుగు పద్యాలు

## వేమన శతకం

1. నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
   తళుకుబెళుకు రాళ్ళు తట్టెడేల?
   చదువు పద్య మరయ జాలదా యొకటైన
   విశ్వదాభిరామ వినురవేమ

2. పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు
   మాటకన్న నెంచ మనసు ధృడము
   కులముకన్న నెంచ గుణము ప్రధానంబు
   విశ్వదాభిరామ వినురవేమ

3. కోపమునకు ఘనత కొంచెమై పోవును
   కోపమునకు మిగుల గోడు గలుగు
   కోపమడచనేని కోర్కెలు నీడేరు
   విశ్వదాభిరామ వినురవేమ

4. నీళ్ళమీద ఓడ నిగిడి తిన్నగబ్రాకు
   బైట మూరెడైన బారలేదు
   నెలవు తప్పుచోట నేర్పరి కోరగాడు
   విశ్వదాభిరామ వినురవేమ

5. ఏమి గొంచువచ్చె నేమి తాగొనిపోవు
పుట్టువేళ నరుడు గిట్టువేళ
ధనములెచట కేగు తానెచటికేగు
విశ్వదాభిరామ వినురవేమ

6. పట్టుపట్టరాదు పట్టివిడువ రాదు
పట్టెనేని బిగియ పట్టవలెను
పట్టు విడువట కన్న పడిచచ్చుట మేలు
విశ్వదాభిరామ వినురవేమ

7. పుట్టిన జనులెల్ల భూమిలో నుండిన
పట్టునా జగంబు పట్టదెపుడు
యముని లెక్కరీతి నరుగుచు నుందురు
విశ్వదాభిరామ వినురవేమ

8. దాత గాని వాని తరచుగా వేడిన
వాడు దాతయౌన వసుధలోన
ఆవురు దర్భనే అబ్ధిలో ముంచిన
విశ్వదాభిరామ వినురవేమ

9. విత్తముగలవాని వీపు పుండైన
వసుధలోన చాల వార్తకెక్కు

పేదవాని ఇంట పెండ్లయిన నెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ

## భాస్కర శతకం

10. ఘనుఁడనట్టివాఁడు నిజకార్యసముద్ధరణార్థమైమహింబని
వడి యల్పమానవుని బ్రార్థనచేయుటతప్పగాదుగా, యన
ఘుఁత గృష్ణజన్మమున నావసుదేవుఁడుమీఁద టెత్తుగా గను
గొని గాలిగానిడరాళ్లకుమ్రొక్కఁడె నాఁడు భాస్కరా.

11. చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుకచాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరుమెచ్చ రెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొడవెడు నుప్పలేక రుచిపుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా.

12. పలుమాఱుసజ్జనుండుప్రియభాషలపల్కు ఁకఠోరవాక్యముల్
పలుకఁడొకానొకప్పడవి పల్కిన గీదునుగాదు నిక్కమే
చలువకువచ్చి మేఘు దొకజాడను దా వడగండ్ల రాల్చినన్
శిలలగునఃటు వేగిరమె శీతల నీరముగాక భాస్కరా.

13. బలయుతుఁడైన వేళ నిజబంధుఁడుతోడ్పడుగాని యాతడే
బలము తొలంగెనేని తనపాలిటశత్రు, వదెట్లుబూరుణడై
జ్వలనుఁడుకానఁగాల్చు తరిసఖ్యమునుజూపును వాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీపమగుపట్టున నార్పడెగాలి భాస్కరా.

14. సిరిగలవానని కెయ్యెడలఁ జేసి నే మేలది నిష్ఫలంబగున్
నెఱిగుఱిరాదు పేదలకు నేర్చునఁజేసని సత్ఫలంబగున్
పఱపునవచ్చి మేఘుఁ డొకవర్షము వాడిన చేలమీఁదటం
గురిసినఁగాక యంబుధల గుర్వంగ నేమిఫలంబు భాస్కరా.

15. దానము సేయగోరిన వదాన్యు కీయఁగ శక్తిలేనిచో
నైనఁ బరోపకారమునకై యొక దిక్కునఁ దెచ్చియైన నీ
బూనును మేఘుఁడంబుధికిబోయి జలంబులదెచ్చి యీయడే
వాన సమస్త జీవులకు వాంఛిత మింపెనలార భాస్కరా.

## నృసింహ శతకం

16. తల్లి గర్భమునుండి ధనము దేఁడెవ్వఁడు, వెళ్ళిపోయెడినాఁడు వెంటరాదు,
లక్షాధికారైన లవణ మన్న మెకాని, మెఱుఁగు బంగారంబు మ్రింగఁబోఁడు
విత్తమార్జనఁజేసి విఱ్ఱవీఁగుటె కాని, కూడఁబెట్టిన సొమ్ము గుడువబోఁడు,
పొందుగా మఱుఁగైన భూమిలోపలఁబుట్టి దానధర్మము లేక దాఁచి దాఁచి,
తుదకు దొంగల కిత్తురో? దొరల కవునొ?
తేనె జుంటీ గ లియ్యవా తెరువరులకు?
భూషణవికాస! శ్రీధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

## భాగవతం

17. పలికెడిది భాగవతమట
పలికించెడువాడు రామభద్రుండట నే
పలికిన భవహరమగునట
పలికెద వేరొండు గాథ పలుకగనేలా

18. అమ్మల గన్నయమ్మ ముగురమ్మలమూలపుటమ్మ చాల పె
ద్దమ్మ సురారులమ్మ కడుపారడి పుచ్చినయమ్మ తన్నులో
నమ్మినవేల్పుటమ్మలమనమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి ఇచ్చుత మహత్త్వపటుత్వకవిత్వసంపదన్.

19. ఇందు గలడందు లేడని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
అందందే కలడు దానవాగ్రణి వింటే.

20. ఇంతింతై వటుదింతయై మరియుదానింతై నభోవీధిపై
నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రునికంత యై ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై